TELTEL/12233

మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 29 శుక్రవారం, నవంబర్ 22 2024 , పేజీలు - 4 వెల : 2/-
https://epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

# ఇది మీ ప్రభుత్వం..

- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- గత ప్రభుత్వానిది ఎప్పుడూ గడీల పాలన
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,నవంబర్21 :** ప్రజా ప్రభుత్వం ప్రజలతో మమేకం అవుతూ ప్రజల సమస్యలు తెలుసుంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అందుకోసమే ముఖాముఖీ కార్యక్రమం కి వచ్చామని తెలిపారు. ప్రలజావాణితో పాటు.. పార్టీ భావజాలం నమ్మి.. ఓటేసిన ప్రజల అభిప్రాయాలను, ఇబ్బందులను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం తీసుకువచ్చామని చెప్పారు. గత ప్రభుత్వం ఎప్పుడూ గడీల మధ్య ఉండి పాలన చేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని అన్నారు. విద్య, వైద్యం మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తోందని చెప్పారు. పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు 40 శాతం పెంచి అందిస్తున్నామని వెల్లడించారు.

వివరాలు 2లో

# 'బాబ్రీ తీర్పుతో ముస్లిం ప్రార్థనా స్థలాలు లక్ష్యంగా మారాయి

**- అసదుద్దీన్ సంచలన వ్యాఖ్యలు**






# నటుడు నాగార్జునపై వ్యాఖ్యల కేసు

- కౌంటర్ దాఖలు చేసిన మంత్రి కొండా సురేఖ

2లో

## మూసీ పునరుజ్జీవం నుంచి

# వెనక్కి తగ్గం

- ఎన్ని శక్తులు అడ్డుపడినా పూర్తి చేస్తాం
- హైదరాబాద్‌ను ప్రపంచస్థాయికి తీసుకు వెళతాం
- ఎక్స్ వేదికగా స్పష్టం చేసిన సిఎం రేవంత్



**హైదరాబాద్,నవంబర్21 :** మూసీ నదిని ప్రక్షాళన చేసి హైదరా బాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తుం దని, ఎన్ని శక్తులు అడ్డుపడినా పక్రియ పూర్తి చేసే బాధ్యతను కాంగ్రెస్ ప్రభత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.'నదుల వెంట నాగరికత వర్ధిల్లాలి..నదులను కబళిస్తే.. మనిషి మనుగడే ప్రశ్నార్ధకమవుతుంది. ప్రజా ఆరోగ్యం పటిష్ఠ ఆర్థికం పర్యావరణ కోణాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చెందాల్సిన హైదరాబాద్‌కు మూసీ ఒక వరం కావాలి. కానీ, శాపంగా మిగిలిపోకూడదు. మూసీ ప్రక్షాళన చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పం. ఈ తరానికే కాదు.. తరతరాలకు మేలు చేసే నిర్ణయం. ఈ నిర్ణయానికి అండగా నిలవాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఎక్స్‌లో

వివరాలు 2లో



# ఆదానీని తక్షణమే అరెస్ట్ చేయాలి

- సెబీ చీఫ్ మాధభి పురీ బచ్‌పైనా విచారణ జరిపించాలి
- ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్

**న్యూఢిల్లీ,నవంబర్21:**లంచం ఆరోపణలపై అమెరికాలో కేసు నమోదైన అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీని తక్షణమే అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. సెబీ చీఫ్ మాధభి పురీ బచ్‌పైనా విచారణ జరిపించాలన్నారు. ఈ మేరకు గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్‌తో కలిసి

వివరాలు 2లో




# తెలంగాణ పర్యటనకు విచ్చేసిన రాష్ట్రపతికి ఘన స్వాగతం...

**హైదరాబాద్,21:** రెండు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్‌కు విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కి బేగంపేట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క స్వాగతం పలికారు. నగర మేయర్ శ్రీమతి విజయలక్ష్మి గద్వాల, ప్రభుత్వ సలహాదారు (ప్రొటొకాల్) శ్రీ హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ శ్రీ జితేందర్, త్రివిధ దళాలకు చెందిన అధికారులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# 25న బిఆర్ఎస్ గిరిజన రైతు ధర్నా

**అనుమతించిన రాష్ట్ర హైకోర్టు**




**హైదరాబాద్,నవంబర్21 :** మానుకోటలో నిర్వహించ తల పెట్టిన బీఆర్ఎస్ గిరిజన రైతు ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నెల 25వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ధర్నా చేసుకునేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. వెయ్యి మంది రైతులతో ధర్నాకు అనుమతి లభించింది. అయితే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజన రైతు ధర్నా వాస్తవానికి గురువారం చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. కానీ పోలీసులు అనుమతించలేదు. దీంతో గిరిజన రైతు ధర్నాకు అనుమతి ఇవ్వాలని బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. ధర్నాకు అనుమతి ఇవ్వకపోగా.. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో అన్ని వీధుల్లో జిల్లా ఎస్పీ సుదీర్ రామనాథ్ కేకన్ ఆధ్వర్యంలో పోలీసుల బలగాలు కవాతు నిర్వహించాయి. ప్రజా పాలనలో కనీసం ధర్నా చేయడానికి కూడా

వివరాలు 2లో

## అదానీతో అనుబంధం

# దేశానికే అవమానం

- అగ్రరాజ్యం అమెరికానే మోసం చేయాలని చూసిన ఘనుడు
- భారత ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వజూపిన మోసగాడు
- అదానీతో కాంగ్రెస్, బీజేపీ అనుబంధం దేశానికి అవమానం
- రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు బేరమెంత?
- మూసీలో అదానీ వాటా ఎంతో చెప్పండి
- తెలంగాణలో పెట్టుబడుల అనుమతులు ఎలా ఇచ్చారు?
- తక్షణం అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలి
- అదానీతో చేసుకున్న చీకటి ఒప్పందాలు అన్నీ బయట పెట్టాలి
- తెలంగాణలో ఆస్తులను కొల్లగొట్టే మీ కుయుక్తులు
- అందులో మీ భడే భాయ్ వాటా ఎంత ?
- మీ అదానీ భాయ్ వాటా ఎంత?
- మీ హైకమాండ్ వాటా ఎంత?.. రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు
- పిల్లలు పిట్టల్లా రాలుతుంటే దిద్దుబాటు చర్యలేవి?
- విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించలేని రేవంత్..
- మహిళలను కోటీశ్వరులను చేస్తాడట
- వేదికల మీదికెక్కి పిట్టలదొర మాటలు
- సీఎం రేవంత్‌పై కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు



**హైదరాబాద్,నవంబర్21 :** అదానీ గ్రూప్స్ అధినేత గౌతమ్ అదానీపై యూఎస్ అభియోగాలు నమోదయ్యాయి. కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడంతోపాటు ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధుల సమీకరణకు పాల్పడినట్లుగా న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు.దానీ గ్రూప్స్ అధినేత గౌతమ్ అదానీపై యూఎస్ అభియోగాలు నమోదయ్యాయి. కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడంతోపాటు ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధుల సమీకరణకు పాల్పడినట్లుగా న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు.

వివరాలు 2లో



# ఆడబిడ్డకో న్యాయం.. ఆదానీకో న్యాయమా..?

- మోడీని విమర్శిస్తూ...

**ఎమ్మెల్సీ కవిత సంచలన ట్వీట్**

**హైదరాబాద్,నవంబర్21 :** అదానీ వ్యవహారంపై బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత సంచలన ట్వీట్ చేశారు. బీజేపీ, ప్రధాని మోదీపై కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. జైలు నుంచి విడుదల అయ్యాక తొలిసారి కవిత రాజకీయ వ్యాఖ్యలు చేశారు. ఎన్నిసార్లు ఎన్ని ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా..? అని కవిత ప్రశ్నించారు.అఖండ భారతంలో అదానికో న్యాయం.. ఆడబిడ్డకో న్యాయమా అని ప్రశ్నించారు. ఆధారాలు లేకున్నా ఆడబిడ్డను కాబట్టి అరెస్ట్ చేయడం ఈజీ. ఆధారాలు ఉన్నా అదానీని అరెస్ట్ చేయడం మాత్రం కష్టమా అని కవిత ప్రధానిని ప్రశ్నించారు. ఎన్ని సార్లు ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా అని సూటిగా ప్రశ్నించారు కవిత.

# బాబ్రీ తీర్పుతో ముస్లిం ప్రార్థనా స్థలాలు లక్ష్యంగా మారాయి

**• అసదుద్దీన్ సంచలన వ్యాఖ్యలు**



/హైదరాబాద్,నవంబర్21 : సంచలన వ్యాఖ్యలు, ఆరోపణలతో నిత్యం వార్తల్లో నిలిచే ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబ్రీ మసీద్ తీర్పుతో ముస్లిం ప్రార్ధన మందిరాలు కొందరికి లక్ష్యంగా మారాయంటూ ఆయన ధ్వజమెత్తారు. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు..ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మొన్నటికి మొన్న తిరుమల వ్యవహారంపై తీవ్రంగా వ్యవహరించిన అసదుద్దీన్ తాజాగా ఉత్తరప్రదేశ్ సంభాల్‌లోని చందౌసికి చెందిన షాహీ జామా మసీదు కేసుకు సంబంధించి ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. బాబ్రీ మసీదు తీర్పు భారతదేశంలోని ముస్లిం ప్రార్థనా స్థలాలను లక్ష్యంగా చేసుకునేందుకు కొందరిని ప్రోత్సహిస్తుందని చెప్పుకొచ్చారు.ఈ విషయమై ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేస్తూ.. 'మసీదును నిర్మించడానికి ఆలయాన్ని కూల్చివేశారంటూ పిటిషన్ వేసిన మూడు గంట్లోనే ప్రాథమిక సర్వేకు సివిల్ జడ్జి ఆదేశించారు. పిటిషన్ వేసిన లాయర్ యూపీ ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సెల్‌గా ఉన్నారు. పిటిషన్ వేసిన రోజు సర్వే నిర్వహించారు. బాబ్రీ విషయంలో కూడా ఇలాగే వ్యవహరించారు. అవతలి వారి వాదన కూడా వినకుండానే కోర్టు ఆదేశాలిచ్చిన గంటలోపే బాబ్రీ తాళాలు తెరిచారంటూ' అసదుద్దీన్ రాసుకొచ్చారు. ఇంతటి వేగాన్ని సాధారణ కేసుల్లో ఎందుకు చూపించరంటూ అసదుద్దీ ప్రశ్నించారు. కోర్టులు ఇలా ఆదేశాలను ఇస్తూ పోతుంటే ప్రార్థనా స్థలాల చట్టం కేవలం చిత్తు కాగితంతో సమానమవుతుంది. ఇలాంటి వ్యాజ్యాలను వెంటనే కోర్టులకు చేరకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ చట్టాన్ని తీసుకొచ్చారని అసదుద్దీన్ గుర్తు చేశారు. వందల ఏళ్ల నుంచి ప్రార్థనల కోసం ఉపయోగిస్తున్న మసీదులపై.. మతపరమైన ప్రేరేతి వ్యాజ్యాలు వేస్తున్నారన్నారు. న్యాయస్థానాలు వీటిని మొదట్లోనే తుంచి వేయాలని అసదుద్దీన్ డిమాండ్ చేశారు.ఇదిలా ఉంటే.. షాహీ జామా మసీదును సర్వే చేయాలని మంగళవారం కోర్టు ఆదేశించింది. 1526లో అక్కడ ఉన్న ఆలయాన్ని కూల్చివేసి మసీదు నిర్మించారని మహంత్ దాఖలు చేసిన పిటిషన్ నేపథ్యంలో కోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. మసీదును నిర్మించేందుకు ఆలయాన్ని కూల్చివేశారా లేదా అని తెలుసుకోవడానికి మసీదు స్థలంలో ప్రాథమిక సర్వే నిర్వహించాలని కమిషనర్‌గా నియమించిన రమేష్ చంద్ రాఘవ్‌ను సివిల్ జడ్జి ఆదిత్య సింగ్ ఆదేశించారు. నవంబర్ 29వ తేదీలోగా సర్వే నివేదిక ఇవ్వాలని కోర్టు ఆదేశించింది.

## పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది

**• పోలీసులు తాగుడుకు దూరంగా ఉండండి • లంచాలకు మరిగితే అంతే సంగతులు**

**• ఎప్పుడూ ఫిట్‌గా ఉండేలా చూసుకోవాలి • పోలీసులకు కీలక సూచనలు చేసిన కమిషనర్ సివి ఆనంద్**



హైదరాబాద్,నవంబర్21 : పోలీసులు తాగుడుకు దూరంగా ఉండాలని సీపీ సీవీ ఆనంద్ విజ్ఞప్తి చేశారు. యువ పోలీసులు ఫిజికల్ ఫిట్‌నెస్‌గా ఉండాలని.. దేనికి ఏ వ్యసనానికి కూడా లొంగకూడదని.. బానిస కాకూడదని తెలిపారు. 'నా 33 ఏళ్ల పోలీస్ సర్వీస్‌లో 75 కేజీల మధ్యలో ఉన్నాను. నేను చాలా ఫిట్‌గా ఉన్నాను. 30 ఏళ్ల క్రితం నా ఐపీఎస్ పాసింగ్ అవుట్ పరేడ్‌లో వేసుకున్న పోలీస్ డ్రెస్ ఇప్పుడు కూడా వేసుకోగలను. మీరు శిక్షణ పొందిన పేట్లబురుజు ఆర్మ్ రిజర్వ్ ఇన్చార్జ్ డీసీపీ దక్షిణామూర్తిని చూడండి ఎంత ఫిట్‌గా ఉన్నారో. ఫిట్‌గా ఉన్న వారిని ఆదర్శంగా తీసుకోండి అని సూచించారు.. పోలీసుల జీతాల విషయంలో ప్రభుత్వం ఎక్కువగా పెంచదు. పోలీసులు అవినీతికి పాల్పడకూడదు. ఐపీఎస్ లాంటి ఉద్యోగంలో కూడా జీతాలు అంతంత మాత్రమే. పోలీస్ శాఖలో మెల్లమెల్లగా జీతాలు పెరుగుతూనే ఉంటాయి. పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది. ఒక పరిస్థితిలో నేను కూడా రాజీనామా చేసి వెళ్ళలనుకున్నా. శిక్షణ తీసుకున్నవారు మీ సేవల ద్వారా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురండి' అంటూ సీపీ ఆనంద్ పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 8,047 మంది పోలీస్ కానిస్టేబుల్స్ శిక్షణ పొందారని.. ఇందులో 4,100 సివిల్, 3,685 మంది ఏఆర్ 2,028 కమ్యూనికేషన్స్, 18 మంది పోలీస్ ట్రాన్స్ పోర్ట్ ఉన్నారని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఇందులో నుంచి హైదరాబాద్ పోలీస్ శాఖకు 1,128 మందిని ట్రైనింగ్ కోసం కేటాయించినట్లు చెప్పారు. ఇప్పుడు 747 మంది దీక్షత్ పాసింగ్ అవుట్ పరేడ్ చేశారన్నారు. 3,081 మంది మహిళల కానిస్టేబుల్స్ పోలీస్ శిక్షణ పొందారన్నారు. 1992లో తాను ఐపీఎస్ శిక్షణ పొందాను పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. అప్పుడు 80 మంది ట్రైనీ ఐపీఎస్‌లు పాల్గొన్నాం. వర్షం పడుతున్నా పరేడ్ పూర్తి చేశాం' అంటూ ఆనాటి విషయాలను గుర్తుచేశారు సీపీ. శిక్షణ పొంది పోలీస్ శాఖలో 35 ఏళ్లు గడపబోతున్నారని... శిక్షణ పొందిన వారు అకుంటిత దీక్షతో పని చేయాలని సూచించారు. పోలీసులు రాజ్యాంగానికి విధేయత చూపాలన్నారు. పోలీసులు నిజాయితీగా, న్యాయంగా పనిచేయాలని తెలిపారు. ప్రజల మాన, ప్రాణాలు కాపాడడంలో కర్తవ్యం నెరవేర్చాలని స్పష్టం చేశారు. పోలీస్ డ్యూటీ అంటే ఒత్తిడితో కూడుకున్నదని ఆయన తెలిపారు.అలాగే పోలీసులకు సీపీ ముఖ్య సూచన చేశారు. కాగా.. తెలంగాణా పోలీస్ అకాడమీలో కానిస్టేబుల్స్ నాలుగవ పాసింగ్ ఔట్ పరేడ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీజీపీ జితేందర్, పోలీసులు ఉన్నతాధికారులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏఆర్, సివిల్, ఎస్‌ఏఆర్‌సీపీఎల్, ఐటీ, సీఏఎన్‌పీటీఓ విభాగాలకు చెందిన 8,047 మంది స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుల్స్ శిక్షణ విజయవంతమైంది. ఫిబ్రవరి21, 2024లో స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుల్స్ శిక్షణ మొదలైంది. రాష్ట్రంలో మొత్తం 19 ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో శిక్షణ జరిగింది. కానిస్టేబుల్ శిక్షణ పొందిన వారిలో 5709 పురుషులు, 2338 మహిళ అభ్యర్థులు ఉన్నారు. ట్రైనీ కానిస్టేబుల్స్‌కు సమగ్రంగా అన్ని అంశాలపై శిక్షణ పూర్తి అయ్యింది. సివిల్, క్రిమినల్, సైబర్ కేసులు, ఎన్‌డీపీఎస్ యాక్ట్, క్రైమ్, సెల్ఫ్ డిఫెన్స్ ఇలా చాలా అంశాలపై ట్రైనింగ్ జరిగింది.

## నటుడు నాగార్జునపై వ్యాఖ్యల కేసు

**• కౌంటర్ దాఖలుచేసిన మంత్రి కొండా సురేఖ**

/హైదరాబాద్,నవంబర్21 : సినీనటుడు నాగార్జున వేసిన పరువు నష్టం దావాపై నాంపల్లి కోర్టులో వాదనలు జరిగా యి. మంత్రి కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలపై నాగార్జున దావా వేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన కౌంట ర్‌ను కొండా సురేఖ తరఫు న్యాయవాది గురుప్రీత్ సింగ్ దాఖలు చేశారు. నాగార్జున తరఫు న్యాయవాది అశోక్ రెడ్డి వాదనలు వినిపించారు. ఇప్పటికే నాగార్జున, ఆయన కుటుంబ సభ్యుల వాంగ్మూలాన్ని కోర్టు నమోదు చేసింది. వాదనల సందర్భంగా నాగార్జున తరఫు



న్యాయవాది అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. నాగార్జునపై కొండా సురేఖ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారన్నారు. ఆ తర్వాత 'ఎక్స్'లో క్షమాపణ కోరుతూ పోస్ట్ పెట్టారన్నారు. ఎక్స్‌లో మంత్రి కొండా సురేఖ పెట్టిన పోస్టును ఆయన కోర్టు ముందు చదివి వినిపించారు. బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని అశోక్‌రెడ్డి అన్నారు. కచ్చితంగా కొండా సురేఖ క్రిమినల్ చర్యలకు అర్హురాలు అని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యల వల్ల నాగార్జున కుటుంబం మానసికంగా ఎంతో కుంగిపోయిందని చెప్పారు. తాజాగా ఈ పిటిషన్ కి మంత్రి కొండా సురేఖ కౌంటర్ వేసింది. కౌంటర్ ఇస్తూ కొండా మంత్రి సురేఖ నాంపల్లి స్పెషల్ కోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. దీంతో ఈరోజు కోర్టు ఆమె లాయర్ గురుమిత్ సింగ్ వాదనలు విననున్నారు. నాగార్జున, నాగ చైతన్య మాట్లాడి సమంతను కేటీఆర్ దగ్గరికి వెళ్లాలని ఒత్తిడి చేశారు. కేటీఆర్ దగ్గరికి వెళ్ళడానికి సమంత ఒప్పుకోలేదు. కేటీఆర్ దగ్గరకి వెళ్ళకపోతే మా ఇంట్లో ఉంటే ఉండు.. లేకపోతే వెళ్ళిపో అన్నారు. అది భరించలేకనే సమంత విడాకులు తీసుకుంది' అంటూ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

## మూసీ పునరుజ్జీవం నుంచి వెనక్కి తగ్గం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ ఓ పోస్ట్ చేశారు. కాగా.. మూసీ పరీవాహక ప్రాంతం మురికి కూపంగా మారి.. హైదరాబాదీలకు విష వాయువులు అందిస్తుందని, దుర్భరంగా మారిన వారి జీవన విధానం మార్చేందుకు మూసీని ప్రక్షాళన చేసి, పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మూసీ వెంట నరకం అనుభవిస్తోన్న పేదవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో యాదవులకు అత్యధికంగా సీట్లు ఇస్తామని, కార్పొరేటర్లు, ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులుగా అవకాశాలు పెంచి నాయకులుగా తీర్చిదిద్దే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును అడ్డుకోవాలని చూసేవారు కుక్కచావు చస్తారని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపట్టి తీరతామని ప్రకటించారు. మూసీ కాలుష్యం వల్ల ఆ నది పరీవాహక ప్రాంత ప్రజలు అణుబాంబుతో కలిగే ప్రమాదం కంటే ఎక్కువ దుష్పరిణామాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరంగా ఉండాల్సిన మూసీ.. శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ పునరుజ్జీవంతోనే వారికి ఆ సమస్య నుంచి విముక్తి కలుగుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గంగా, సబర్మతి నదులను రూ.40 వేల కోట్లతో సుందరీకరణ చేసుకుంటే, తాను తెలంగాణ ముఖ్యమంత్రిగా మూసీ పునరుజ్జీవం చేయొద్దా? అని ప్రశ్నించారు. ప్రధాని చేసిన పనిని మెచ్చుకుంటూ.. మూసీ ప్రక్షాళనపై నకిలీ బీజేపీ నేతలు అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. కమిషన్ల కోస మే మూసీ ప్రాజెక్టు చేపట్టానని బీఆర్ఎస్ అంటోం దని, ఈ మూ సీ ప్రక్షాళన చేయకపోతే తన జన్మ దండగ అని భావో ద్వేగానికి లోనయ్యారు. 'రూ.1.50 లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళన చేపట్టి.. రూ.25 వేల కోట్లు దోచుకునే ప్రయత్నం చేస్తున్నామంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అదానీతో అనుబంధం దేశానికే అవమానం

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆసక్తికర ట్వీట్ చేశారు. అగ్రరాజ్యం అమెరికానే మోసం చేయాలని చూసిన ఘనుడు.. భారత ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వజూపిన మోసగాడని విమర్శించారు. అదానీతో కాంగ్రెస్, బీజేపీ అనుబంధం దేశానికి అవమానం, అరిష్టమన్నారు. రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ఎంత ఇవ్వజూపిండో, మూసీలో అదానీ వాటా ఎంతో అంటూ ప్రశ్నించారు. ఇలాంటి మోసగాడికి.. దగాకోరుకా.. తెలంగాణలో పెట్టుబడుల అనుమతులు ఎలా ఇచ్చారంటూ మండిపడ్డారు. తక్షణం అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలని.. అదానీతో చేసుకున్న చీకటి ఒప్పందాలు అన్నీ బయట పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఆస్తులను కొల్లగొట్టే మీ కుయుక్తులలో మీ భడే భాయ్ వాటాఎంత ? మీ అదానీ భాయ్ వాటా ఎంత? మీ హైకమాండ్ వాటా ఎంత? అంటూ కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా నిలదీశారు.గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్‌తో పాటు మరో ఏడుగురిపై అభియోగాలు నమోదయ్యాయి. అదానీ, అనుబంధ సంస్థలు 20 సంవత్సరాల్లో రెండు బిలియన్ డాలర్ల లాభం పొం సోలార్ పవర్ ప్లాంట్ ఒప్పందాలను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు 265 మిలియన్ డాలర్ల లంచాలు ఇవ్వ జూపినట్లుగా ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అమెరికాతో పాటు ఇంటర్‌నేషనల్ ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధులను సమీకరించేందుకు కంపెనీ ప్రయత్నించారని అభియోగాలు మోపారు.అదానీ గ్రీన్ ఎనర్జీలో అక్రమ మార్గాల ద్వారా కంపెనీ మూడు బిలియన్ డాలర్లకుపైగా రుణాలు, బాండ్లను సేకరించినట్లుగా న్యూయార్క్ ప్రాసిక్యూటర్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ మరో సివిల్ కేసు నమోదు చేసింది. యూఎస్ సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించి అదానీ గ్రీన్ ఎనర్జీ అమెరికా ఇన్వెస్టర్ల నుంచి 175 మిలియన్ డాలర్లకుపైగా సేకరించినట్లుగా ఆరోపించింది. ఈ వ్యవహారంపై దర్యాప్తు జరిపి జరిమానాతో పాటు కంపెనీపై ఆంక్షలు విధించాలని రెగ్యులేటర్ కోరింది. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించలేని రేవంత్.. మహిళలను కోటీశ్వరులను చేస్తాడట అంటూ మండిపడ్డారు. రోజుకో గురుకుల పాఠశాలలో ఆహారం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నడూ లేనిది గురుకుల పాఠశాల్లో ఇప్పటి వరకు 40 మందికి పైగా విద్యార్థులు మరణించారని చెప్పారు. పిల్లలు పిట్టల్లా రాలుతుంటే దిద్దుబాటు చర్యలు తీసుకోకుండా వేదికల మీదికెక్కి పిట్టలదొర మాటలు చెబుతున్నాడని విమర్శించారు. తల్లికి బువ్వ పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయించాడట అని ఎద్దేవా చేశారు. దవాఖానల్లో విద్యార్థులు, చెరసాలలో రైతన్నలు, ఆందోళనలో నిరుద్యోగులు.. జాగో తెలంగాణ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## ఆదానీని తక్షణమే అరెస్ట్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా ప్రధాని మోదీపై మరోసారి విమర్శలు ఎక్కుపెట్టారు. అమెరికా, భారత చట్టాలను అదానీ ఉల్లంఘించారనే విషయంపై ఇప్పుడు స్పష్టత వచ్చిందని రాహుల్ గాంధీ అన్నారు. మోదీ, అదానీల బంధం భారత్‌లో ఉన్నంత వరకే సురక్షితమన్నారు. తాజా ఆరోపణలపై తక్షణమే జేపీసీతో విచారణ జరిపించాలన్నారు. శీతకాల సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామన్నారు.తన అవినీతి ద్వారా దేశ ఆస్తుల న్నీ అదానీ కొల్లగొట్టారని ఆరోపించారు. ఆయనను వెంటనే అరెస్ట్ చేసి విచారిస్తే విషయాలన్నీ బయట పడతాయని అన్నారు. ఆయనను రక్షిస్తున్న సెబీ చీఫ్‌ను ఆ పదవి నుంచి తొలగించి ఆమె పైనా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లంచం ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సంబంధం లేకుండా విచారణ జరిపించాలని రాహుల్ గాంధీ కోరారు. 'అదానీ అరెస్టు కాడని, ఆయనపై విచారణ జరగదని నేను గ్యారంటీ ఇస్తాను. ఎందుకంటే ఆయన్ను మోదీ కాపాడుతున్నారు' అని రాహుల్ గాంధీ ఆరోపించారు.

## 25న బిఆర్ఎస్ గిరిజన రైతు ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

భగ్గుమన్నది. ఇలాంటి ధోరణులు ప్రజాస్వామ్యానికి మంచివి కాదని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో ధర్నా కోసం హైకోర్టును బిఆర్ఎస్ ఆశ్రయించింది.

## ఇది మీ ప్రభుత్వం..

(మొదటి పేజీ తరువాయి)

అనేక పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం రాగానే TGPSC% ప్రక్షాళన చేసి 50వేల ఉద్యోగాలు భర్తీ చేశామ న్నారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు సరిగ్గా నిర్వహించాలేక గాలికి వదిలేశారని విమర్శించారు. BRS కుటిల ప్రయత్నా లను తట్టుకొని ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ.. ఆ వడ్డీని ప్రభుత్వం కట్టనుందని చెప్పారు. మహిళా సంఘాలతో వెయ్యి మెగా ఓల్ట్ ల విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం చేసుకున్నా మన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని స్పష్టం చేశారు. 60 ITIలను అడ్వాన్స్ టెక్నాలజీ తో ముందుకు వెళ్లేలా ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని చెప్పారు. ఇది పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని, కుల గణన చారిత్రాత్మక విజయమని అన్నారు. దేశానికి తెలంగాణ మోడల్ గా కుల గణన నడుస్తుందని తెలిపారు. కుల గణనను అడ్డుకోవాలని దోపిడీ దారులు ప్రయత్నం చేస్తున్నారని,వనరులుప్రజలకుసమానంచేస్తామనిహామీ ఇచ్చారు.

## లగచర్ల ఘటనలో పోలీసులు కోర్టు ధిక్కరణ

**• హైకోర్టులో పిటిషన్ వేసిన పట్నం నరేందర్ రెడ్డి భార్య**




/హైదరాబాద్,నవంబర్21 : లగచర్ల ఘటనలో పోలీసులపై హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా తన భర్త పట్నం నరేందర్ రెడ్డి అరెస్టు జరిగిందని పట్నం శృతి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పోలీసులపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఒక వ్యక్తిని అరెస్టు చేసే సమయంలో అనుసరించాల్సిన నిబంధనలు పాటించలేదని పిటిషనర్ పేర్కొన్నారు. డీ.కే బసు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పిటిషన్‌లో శృతి పేర్కొన్నారు. ప్రతివాదులుగా ఐజీ వి.సత్యనారాయణ, వికారాబాద్ ఎస్పీ కె. నారాయణరెడ్డి, బొమ్మరాస్పేట ఇన్స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై మహమ్మద్ అబ్దుల్ రవూఫ్ పిటిషనర్ చేర్చారు. ప్రతివాదులుగా ఉన్న పోలీసులపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలంటూ పట్నం శృతి కోరారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు శుక్రవారం విచారించే అవకాశం కనిపిస్తోంది.

### ఎన్నికల హామీలను విస్మరించిన రేవంత్

**లగచర్ల ఘటనపై సిపిఎం విమర్శలు**

హైదరాబాద్,నవంబర్21: రాష్ట్రంలో ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ పునరుద్ధరించడమే నా 7వ గ్యారంటీ అని రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చెప్పాడు. నేడు అధికారం చేపట్టాక మాట మార్చాడని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం తమ్మినేని ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా లగచర్లలో వామపక్ష నేతలు పర్యటించారు.

# రిజర్వేషన్ల దోపిడీకి అడ్డుకట్ట వేయాలి

**బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు వ్యాఖ్య**



**సూర్యాపేట : (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )**ఈ డబ్ల్యూ ఎస్ పేరుతో జరుగుతున్న రిజర్వేషన్ దోపిడీని ప్రతిఘటించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు. గురువారం నాడు ఆయన సూర్యాపేటలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబు, పట్టణ సిపిఐ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, గాలి రామకృష్ణ కలసి పాత్రికేయులతో మాట్లాడుతూ.... బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థుల అవకాశాలు ఈ డబ్ల్యూ ఎస్ కోటా కొల్లగొడుతుందని జనాభా ప్రాతిపదికన అందాల్సిన రిజర్వేషన్లు నాలుగు శాతం కూడా లేని అగ్రవర్ణాలు 10 శాతం రిజర్వేషన్లు అనుభవిస్తున్నారని బీసీ ఎస్సీ ఎస్టీ అభ్యర్థుల కన్నా తక్కువ మార్కులు వచ్చిన వారు ఎక్కువ ఉద్యోగాలు పొందుతున్నారని కేవలం బిసి ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు అని చెప్పి వారినేదో ఉద్ధరిస్తున్నట్టుగా పాలకులు బిసి ఎస్సి ఎస్టి వర్గాలను మోసం చేస్తూ వారి రిజర్వేషన్లను అగ్రవర్ణాల వారికే కట్టబెడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. మెరిట్ మార్కులు సాధించిన బీసీ ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు ఓపెన్ కేటగిరి పోస్టులు పొందే జీవో 55 ను రద్దుచేసి, మెరిట్ మార్కులు పొందినా కూడా కేవలం రిజర్వేషన్ కేటగిరి పోస్టులలో మాత్రమే భర్తీ చేసి జీవో 29 ని అమలులోకి తేవడం మెజారిటీ అభ్యర్థులకు అన్యాయం చేసినట్లు కాదా అని ఆయన ప్రశ్నించారు

గ్రూపు 4 ఉద్యోగాలలో ఈ డబ్ల్యూ ఎస్ – డబ్ల్యూ లో మూడు వందలఅరవై ఐదు ర్యాంకు వచ్చిన వారికి జాబు వస్తే బీసీ –ఇ లో 35 ర్యాంకు వచ్చిన వారికి జాబు రాలేదని

అందువల్ల మేధావులు విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాలు ఇప్పటికైనా రిజర్వేషన్ల దోపిడీ కి అడ్డుకట్ట వేసేందుకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా** ఖమ్మంలో ఈవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం తనిఖీ చేశారు.నెలవారి తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో గల ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూలి, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, తాళం వేసి ఉన్న గోడౌన్ రూమ్ సీల్ ను పరిశీలించి డబుల్ లాక్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా చేస్తున్న డ్యూటీ సమయాన్ని అడిగి తెలుసుకొని హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. భవనం ఆవరణలో చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఫైర్ ఎక్విప్మెంట్ కండీషన్ పరిశీలించాలని సూచించారు.

కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# గురుకుల,ప్రభుత్వ హాస్టల్లో అధికారుల పర్యవేక్షణ ఉండాలి


**అదనపు కలెక్టర్ కు రాపోలు నవీన్ వినతి**



**నేరేడుచర్ల,నవంబర్ 21 ( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):** భావి భారత పౌరుల భవిష్యత్తుతో పాలకులు చెలగాటం ఆడవద్దని బిఆర్ఎస్ హుజూర్ నగర్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ విజ్ఞప్తి చేశారు.గురువారం ఆయన నేరేడుచర్లకు వచ్చిన జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబుకు వినతిపత్రం ఇచ్చిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలు,సాంఘిక సంక్షేమ హాస్టళ్ల లోనూ కలుషిత ఆహారాన్ని భుజించడం వల్ల వందల సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు తీవ్ర ఆస్వస్థతకు గురవుతున్నారని పేర్కొన్నారు. సంక్షేమ హాస్టళ్ల నిర్వహణలో అలసత్వాన్ని ఆయన ప్రశ్నించారు. గత సంవత్సర కాలంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి ఎన్నో సంఘటనలు జరిగాయని, ప్రభుత్వం విచారణకు ఆదేశించి చేతులు దులుపుకుంటుందన్నారు.

ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులు తమ పిల్లలను గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలోనూ చేర్పిస్తున్నారని అన్నారు. వారి ఆశలు వమ్ము కాకుండా ప్రభుత్వం అన్ని గురుకుల, ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లకు ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణలో ఉంచాలని కోరారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్ లో సత్తా చాటిన విద్యార్థులు




**నేరేడుచర్ల,నవంబర్ 21 ( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):** మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ను గురువారం జడ్పీహెచ్ఎస్ నేరేడుచర్ల ఇన్చార్జ్ హెడ్మాస్టర్ మాతంగి సైదులు, మండల విద్యాధికారి పి.సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ లో ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జడ్పీహెచ్ఎస్ దిర్శించర్ల ప్రథమ స్థానం, గురుకుల పాఠశాలల విభాగంలో మహాత్మ జ్యోతిరావ్ పూలే బాలుర పాఠశాల ప్రథమ స్థానం, ప్రైవేట్ పాఠశాలల విభాగంలో పినాకిల్ పాఠశాల ప్రథమ స్థానం, తెలుగు మీడియం విభాగంలో జడ్పీహెచ్ఎస్ మేడారం ప్రథమ స్థానం సాధించాయి. మండల స్థాయిలో ప్రథమ స్థానాలు సాధించిన విద్యార్థులకు మండల విద్యాధికారి పి.సత్యనారాయణ రెడ్డి, మెమెంటోలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.విజయకుమార్ శ్యాంబాబు ఆర్.సత్యనారాయణ ఆర్.శ్రీనివాస్,ఎం.మాధవి స్థానిక పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా ధ్వజస్తంభ ప్రతిష్టమహోత్సవం

**రామలింగేశ్వరస్వామి ఆలయంలో కన్నుల పండుగగా ధ్వజస్తంభ ప్రతిష్టమహోత్సవం**



**మనప్రజాప్రతినిధి //తిరుపతి జిల్లా,**తిరుపతి జిల్లా సత్యవేడు మండలం మదనంబేడు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీమరగదాంబిక రామలింగేశ్వరస్వామి ఆలయంలో కన్నుల పండుగగా ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో రుత్వికులు నిర్ణయించిన సుముహూర్తం మేరకు గురువారం ఉదయం10-15 గంటల నుంచి 11 గంటల మధ్యలో గర్భగుడి రామలింగేశ్వరస్వామికి ఎదురుగా వందలాది మంది శివభక్తుల శివనామస్మరణలు,మంగళవాయిద్యాలు మార్మోగుతుండగా ప్రత్యేక పూజారుల మంత్రోచ్ఛారణల మధ్య నూతన ధ్వజస్తంభాన్ని శాస్త్రోప్తంగా పీఠంపై ప్రతిష్ట చేశారు.అంతకుమునుపు ఆలయంలో ప్రత్యేక పూజారులు ఇందూరిరవికుమార్,యోగేశ్వర్,బాలాజీ, వీరభద్రం తదితరుల బృందం ఆలయ మండపంలో మరగదాంబిక శ్రీరామలింగేశ్వర స్వామితో పాటు నవగ్రహాలు,కాలభైరవుడు,దుర్గాదేవి,దక్షిణామూర్తి తదితర ఉప దేవత మూర్తులు,గ్రామ దేవతతో సహా 21 కలశాలను ఆలయ మండపంలో ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేయడంతో పాటు హోమం నిర్వహించారు.తదనంతరం మహిళా భక్తులు పొంగళ్ళు వండి స్వామివారికి నైవేద్యం సమర్పించిన తర్వాత మరుగుదాంబిక రామలింగేశ్వర స్వామికి అభిషేకం నిర్వహించారు.వివిధ పుష్పాలతో స్వామిని అలంకరించి మహాఆరతి ఇవ్వడం జరిగింది.అనంతరం ధ్వజస్తంభాన్ని ప్రతిష్ట చేసిన పీఠం వద్ద బంగారు,పంచలోహాలు, నవరత్నాలు,నవధాన్యాలు వంటి వివిధ ద్రవ్యాలను భక్తులు తడోప తండాలుగా వచ్చి సమర్పించుకొని శివ భక్తిని చాటుకున్నారు.ఈ క్రమంలోనే శివ దీక్ష వహించిన భక్తులందరూ పూజ నిర్వహించిన కలశాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. తదనంతరం 21 కలశాల తీర్థాన్ని ధ్వజస్తంభ పీఠం గోతిలో పోసిన తర్వాత శంభో శంకర హర హర మహాదేవ అంటూ నూతన ధ్వజస్తంభాన్ని భక్తులు మోస్తూ ఆలయం చుట్టూ ప్రదక్షణం చేసిన తర్వాత పీఠం గోతిలో నిలిపి ఇసుకతో పటిష్టం చేసి పూజలు జరపడంతో ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం పూర్తయ్యాయి.ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవమును పరిష్కరించుకొని ఆలయాన్ని సందర్శించిన భక్తులందరికీ ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం అన్నదానం పెద్ద ఎత్తున నిర్వహించారు.ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాన్ని గ్రామ మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు,మురుగయ్య తదితర గ్రామ పెద్దలు పర్యవేక్షించారు.

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 21,**
మెదక్ జిల్లా చేగుంట మండల స్థాయిలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మండలంలోని 14 పాఠశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎంఈఓ నీరజ మాట్లాడుతూ చెకుముకి టాలెంట్ పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులలో విజ్ఞాన శాస్త్రం పట్ల అభిరుచి, మక్కువ పెరుగుతుందని, విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించడానికి అవకాశం ఉంటుందని, అన్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంట. తెలంగాణ మోడల్ స్కూల్ చేగుంట, మరియు శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చేగుంట, పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. మండల స్థానంలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో నవంబర్ 28 న చెకుముకిపరీక్ష నిర్వహించడం జరుగుతుందని, అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి హెచ్ఎం రఘుపతి, నిర్వాహకులు సుధాకర్ రెడ్డి,శ్రీనివాస్,రాజేశ్వర్,ఉపాధ్యాయులు,వెంకటేష్, మనోహర్, నరసింహారావు, నర్సింలు, రాజిరెడ్డి,గోవింద్,వివేక్, రాజా గౌడ్, శ్రీదేవి,సంధ్యారాణి,శ్రీవాణి,తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ బాలల దినోత్సవం ఘనంగా






**మనప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం.** బండారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో. 20-11-2024 న ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ ఏర్పేడు మండల కోర్డనేటర్ శిరీష మాట్లాడుతూ నవంబర్ 14 న జాతీయ బాలల దినోత్సవం మొదలుకొని నవంబర్ 20 న అంతర్జాతీయ బాలల దినోత్సవం వరకు వారం రోజుల పాటు బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ వారం రోజుల పాటు ప్రపంచవ్యాప్తంగా బాలల హక్కుల గురించి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం బాలలకు ఎలాంటి హక్కులు ఇచ్చింది, ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ బాలల హక్కుల ఒడంబడిక ద్వారా ఎలాంటి హక్కులు ప్రాప్తించాయి అని వివరించడం జరిగినది. ఏం ఈ ఓ దయాకర్ మాట్లాడు తూ జరుగుతున్న లైంగిక దాడుల గురించి, బాల్యవివాహాల గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. అనంతరం 8,9,10 వ తరగతి పిల్లలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి తరగతికి ముగ్గురు విజేతల చొప్పున జ్ఞాపికలను అందజేయడం జరిగినది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నిర్మల్ కుమార్ గారూ పోలీస్ రమేష్ బాబు ప్రగతి సంస్థ సిబ్బంది వెంకటేష్ మురయ్య తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట నవంబర్ 21,**మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ మండలం ఖాజాపూర్ గ్రామానికి చెందిన సాయిని యాదమ్మ. ఇల్లునేడు కరెంటు షార్ట్ వల ఇల్లు పూర్తి దగ్ధం అయింది ఇంట్లో ఉన్న రెండు క్వింటాళ్ల బియ్యం 45 వేల రూపాయలు నగదు, తన ఇంట్లో ఉన్న తన కుమారుడి చదువు సర్టిఫికెట్స్,వ్యవసాయ భూమి సంబంధించిన బుక్స్,సర్టిఫికెట్స్ దుస్తులు పూర్తి గా దగ్ధం అయ్యా అని సాయినీ యాదమ్మ తెలిపారు, యాదమ్మ స్థానిక పరిశ్రమలో కూలిపనిగా పనిచేస్తూ జీవనం సాగిస్తూ ఉంటుందని, ఇలా తన ఇల్లు సర్వం కోల్పోయినందున తనను ప్రభుత్వం గాని దాతలు గాని సహాయ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు

# పాల ఉత్పత్తులపై అవగాహన సదస్సు....

**శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయము, నిపుణుల చేత.. పాల ఉత్పత్తులపై అవగాహన సదస్సు....**






**మనప్రజాప్రతినిధి// ఏర్పేడు మండలం.**నిరంతర పశు వైద్య విద్య మరియు సమాచార కేంద్రం. శ్రీ వేంకటేశ్వర పశువైద్యవిశ్వవిద్యాలయము తిరుపతి వారుజితోజి ఎస్ ఓ ఎస్ ఆర్గనైజేషన్ .. ఎన్జీవో. ఏర్పేడు వారి సహకారంనాబార్డ్ వీరు స్పాన్సర్ చేసిన పాడి పరిశ్రమ –గ్రామీణ వ్యవస్థాపకత" అను అంశముపైన 15 రోజులుపాటు డ్వాక్రా మహిళలకు 11.11.2024 నుండి 25-1వరకు ఆక్కుర్తి గ్రామం, శ్రీకాళహస్తి మండలం, తిరుపతి జిల్లా నందు నిర్వహిస్తున్నారు.
ఈ శిక్షణలో భాగంగా, అక్కుర్తి నుంచిమహిళలకు శాస్త్రీయంగా పాడి పశువుల పెంపకం పై అవగాహన కల్పించి, గత రెండు రోజులుగా మహిళలచే విలువ ఆధారితే పాల పదార్థాల తయారీ చేయిస్తువీటి అవశ్యకతపై శిక్షణను యివ్వడమైనది.పాల పదార్థాలైన కోవా, రసగుల్లా, రసమలై, కోవా వేంద్రిక్ మొదలగునవిఈశిక్షణ కార్యక్రమమును ముఖ్యఅథితిధిగా నాబార్డ్ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ మేనేజర్ సునీల్ విచ్చేసి, మహిళల ను ఉద్దేశించిమాట్లాడుతూ పాడి పరిశ్రమఅదేవిధంగా విలువ ఆధారిత పాల పదార్థాల ద్వారాఎక్కువ ఆదాయం పొందవచ్చును అని వివరిస్తూ పాడి పరిశ్రమ వ్యర్థాలను కూడా సమర్ధవంతంగావినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమము
ఆ నిర్వాహకురాలు ప్రొఫెసర్ డా?కె. సుజాల్,ఆర్డినేటర్, సీసీ వి ఈ సి . ఎస్ వి వి యు తిరుపతి వారు మాట్లాడుతూ ఈ శిక్షణ తీసుకున్న ప్రతి మహిళా, నేర్చుకున్నవిజ్ఞానాన్ని వుపయోగించి ఎంటర్ ప్రెన్యూర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో, డెయిరీ టెక్నాలజీ కాలేజీప్రొ ఎఎ విజయ గీత, డా రవివర్మపాల్గోని మహిళలకు పాల పదార్థాలపైన శిక్షణయిచ్చారు. మునిరత్నం, ఎస్ ఓ ఎస్ ఆర్గనైజేషన్ వారు పాల్గొన్నారు.

# నిమ్మపల్లిలో ఉరి వేసుకొని వ్యక్తి మృతి



**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్లతేదీ ,21 ,నవంబర్** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో గురువారం మానుపాటి చంద్రయ్య(55) ఇంట్లో ఉరి వేసుకొని చనిపోయాడు.కుటుంబ సభ్యుల,గ్రామస్తుల వివరాల ప్రకారం మృతుడు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నడని ఇంతకు ముందు కూడా చనిపోవడానికి ప్రయత్నం చేశాడని వారు తెలిపారు. అనారోగ్య పరిస్థితి వల్లే భాధ తట్టుకోలేక ఉరి వేసుకొని మృతి చెంది ఉంటడని కుటుంబ సభ్యులు,గ్రామస్తులు తెలిపారు.పోలీసులకు సమాచారం ఇవ్వండంతో ఘటన స్థలానికి చేరుకొని మృతి గల కారణాలు అడిగి,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.పంచినమా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా అస్పత్రికి తరలించారు.మృతుడికి భార్య లక్ష్మి, కొడుకులు రాజు, శేఖర్, కూతురు రాజమణి లు ఉన్నారు

# పంజాబీ ధాబాపై ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ రైడ్స్, 128 గ్రాముల మత్తు పదార్థం స్వాధీనం



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట నవంబర్ 21,**మెదక్ జిల్లా మాసాయిపేట్ పట్టణ కేంద్రం లో గల 44 జాతీయ రహదారి పై ఉన్న షేరి పంజాబీ ధాబా పై నమ్మదగిన సమాచారం మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ప్రత్యేక బృందం దాబాపై తనిఖీ చేయడం జరిగింది, అనంతరం దాబాలో హీరోయిన్ తయారీకి వాడే 128 మత్తు పదార్థం స్వాధీనం చేసుకున్నామని, దాబా మేనేజర్ రవీందర్ సింగ్ ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు అధికారులు తెలిపారు

# గిరిజన బతుకులతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్**
కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద గిరిజన బతుకులతో చెలగాటం ఆడుతోందని ఎన్ బి ఎం ఐ మేడచెల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్ అన్నారు. కీసరలోని స్థానిక ఎన్ బి ఎం ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలో ప్రభుత్వం ఫార్మా కంపెనీ ఏర్పాటును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తాము భూములు ఇవ్వమని గిరిజనులు చెబు తున్నా బలవంతంగా లాక్కోవడానికి ప్రయత్ని స్తోందని ఆరోపించారు. ఫార్మా సిటీ ఏర్పాటు కోసం భూములిచ్చేందుకు అక్కడి రైతులు సిద్ధం గా లేరన్నారు. ప్రజాభిప్రాయ సేకరణకు కలెక్టర్ ఎలాంటి భద్రత లేకుండా వచ్చారని అన్నారు. లగచర్లలో అధికారులుపై ఎవరో దాడి చేస్తే అమాయకులైన గిరిజనులను అక్రమంగా అరెస్టు చేసి జైలు పంపించడం సరికాదన్నారు. దుద్యాల మండలంలోని ఆరు గ్రామాలు, తండాల్లోభయంకరమైన వాతావరణం నెలకొందని ఆందో ళన వ్యక్తం చేశారు. అక్కడి తండాలు, గ్రామాలకు ఎవరినీ వెళ్లనీయకుండా పోలీసులు పికెటింగ్ను ఏర్పాటు చేశారని అన్నారు. గతంలో ఇందిరమ్మ రాజ్యంలో నాటి ప్రభుత్వం గిరిజనులకు భూము లు ఇస్తే, ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూములను గుంజుకుంటోందని దుయ్యబ ట్టారు. దళిత, గిరిజనులు, అమాయక రైతుల భూములు బలవంతంగా లాక్కొని పరిశ్రమలు నిర్మిస్తామంటే ఊరుకోమని హెచ్చరించారు. దళిత, గిరిజన బతుకులతో చెలగాటం మానుకో వాలని.. ఫార్మాసిటీ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, గిరిజనులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.


# తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండా ఆవిష్కరణ



**ప్రజా ప్రతినిధి/ వలిగొండ** ప్రపంచ మత్స్య సంపద దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రాల రాములు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి, ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ లు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాటం చేయాలని ఆయన తెలిపారు, అంతకుముందు గ్రామంలో ముదిరాజ్ లు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు నిమ్మల సురేష్,గణ బోయిన మల్లేశం, మంత్రి కాశయ్య, బత్తెపు శ్రీను,నిమ్మల అశోక్,మారబోయిన శంకరయ్య,దుడ్డు చంద్రం,పిట్టల లక్ష్మయ్య,బుంగమట్ల రాములు, మారబోయిన అంజయ్య,చెవ్వ చెన్నయ్య, దాసబోయిన పెద్దలు, బొల్లెబోయిన మధు, దుడ్డు గణేష్,దుడ్డు నవీన్,బుంగపట్ల వెంకట్,సూరబోయిన దయాకర్,బత్తెపు శేఖర్,మారబోయిన పరశురాములు, నిమ్మల శేఖర్,దుడ్డు ఆంజనేయులు,చెవ్వ రాజు,తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సమగ్ర సర్వేను వేగవంతం చేయాలి

**అదనపు కలెక్టర్ రాంబాబు**



**నేరేడుచర్ల,నవంబర్ 21 ( మన ప్రజాప్రతినిధి దినపత్రిక ):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కుటుంబ సమగ్ర సర్వేను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. గురువారం నేరేడుచర్ల తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మండల ప్రజా పరిషత్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంలో కుటుంబ సమగ్ర సర్వే డేటా ఎంట్రీ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు.కుటుంబ సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.అధికారులు ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. అధికారులు,సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సైదులు,ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి,డిప్యూటీ తహసీల్దార్ మౌనిక,ఎంపిఓ హరిసింగ్,ఆర్ఐ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యను బలోపేతం చేద్దాం...

-ప్రిన్సిపల్స్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి (సిద్దిపేట): ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని కోహెడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, జిల్లా ఇంటర్ విద్యాధికారి రవీందర్ రెడ్డి అన్నారు.





**మనప్రజాప్రతినిధి//ప్రభుత్వ జూనియర్ కళాశాల//సిద్దిపేట,** ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా తెలంగాణ గజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ (టిజిఎల్ఏ) రాష్ట్ర అధ్యక్షులు కనకచంద్రనం రవీందర్ రెడ్డిని స్థానిక కార్యాలయంలో గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రిన్సిపల్స్, అధ్యాపకులు సమన్వయంతో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం కళాశాలలో నెలకొన్న సమస్యలతోపాటు అధ్యాపకుల సమస్యలను కనుక చంద్రం రవీందర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో టీజీఎల్ఏ రాష్ట్ర అధికార ప్రతినిధిని నంట శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి నగేష్ రాష్ట్ర నాయకులు శనిగరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఒప్పంద పత్రాలు అభినందనీయం

**- జాతీయ సేవా పథకం యూనిట్ల మధ్య ఒప్పంద పత్రాలు.**
**అభినందనీయం - డా జి సునీత ప్రిన్సిపాల్**



**మనప్రజాప్రతినిధి//సిద్దిపేట,** ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి సిద్దిపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 2 విభాగము మరియు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల సిద్దిపేట ఎన్.ఎస్.ఎస్ విభాగము సంయుక్తంగా ఒప్పంద పత్రాలని కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పంద పత్ర కాలం రెండు సంవత్సరాలు నిర్ణయించడం జరిగింది.ఈ ఒప్పందం ప్రకారం. రెండు కళాశాలల వాలంటీర్లరు రాష్ట్ర, జాతీయ కార్యక్రమాలను కలిసి చేయాలని వివిధ వ్యక్తిత్వం వికాస కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నవ చైతన్యాన్ని నింపి వారిలో పౌర స్పృహ కల్పించడంతోపాటు వాలంటీర్లు, ప్రోగ్రాం అధికారులు ఒకరికొకరు మార్పిడి ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని అలాగే విద్యార్థులను క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లి సేవభవాన్ని వారిలో కలుగ చేస్తారనీ, ముఖ్యంగా ఒక గ్రామాన్ని లేదా కాలాని ని దత్తత తీసుకోని సేవకార్యక్రమాలను చేస్తామని ..ఇంకా ఆర్థిక,సమాజిక,విద్యా మౌలిక వసతుల లభ్యత వంటి అంశాల పై సర్వే నిర్వహించి నివేదిక ను రూపొందించి సంబదించిన అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అందజేస్తారని తెలిపారు..కళాశాల ప్రిన్సిపాల్ డా జి సునీత మాట్లాడుతూ.. రెండు కళాశాలల మధ్య ఒప్పంద పత్రాలు ఆదర్శనీయం, అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరు కళాశాలల ప్రిన్సిపాల్ లు డాక్టర్ జి.సునీత,ఎస్. సత్యనారాయణ మరియు ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారులు ప్రోగ్రాం అధికారులు డా. ఎం శ్రద్ధానందం, డి. నగేష్ తో పాటు ..తెలుగు లెక్చరర్ సి హెచ్ కనక చంద్రం.., వైస్ ప్రిన్సిపాల్ డా. పి. అయోధ్య రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి డా. గోపాల సుదర్శనం, లిఅధ్యాపకులు డా కె రాని, డా పుణ్యమ్మ, బి. కృష్ణయ్య, జి. బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థాన ఆస్తుల.. ఆక్రమణను అడ్డుకోండి.......

**- శ్రీకాళహస్తి దేవస్థానం ఈఓ కి వినతి - దేవస్థాన ఆస్తుల.. ఆక్రమణను అడ్డుకోండి**





**మనప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తీ:** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ఈఓ దేవస్థాన ఆస్తుల ఆక్రమణ అడ్డుకోండిలి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలిలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం రాజగోపురం ముందు ఉన్న గాంధీ మహాత్ముని విగ్రహం పక్కన దేవస్థానానికి సంబంధించిన స్థలంలో ప్రైవేటు వ్యక్తులు ఐరన్ రాడ్స్ ని ఏర్పాటుచేసి కాంక్రీట్ సిస్టంతో దాదాపుగా 10 పోల్స్ నాటి ఉంటే దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది,గానీ హోంగార్డ్ సిబ్బంది,గాని ఇంజనీరింగ్ సిబ్బంది,గాని డీసీబీ సిబ్బంది,గానీ ఎవరు అక్కడ ఆపక పోవడం నిర్మాణం ప్రారంభం అవ్వడం చూస్తుంటే ఆశ్చర్యకరంగా ఉంది.. ఒక విధంగా బాధాకరంగా ఉంది. ఇంతమంది సిబ్బంది ఉండి మీ దృష్టికి ఎందుకు తీసుకు రాలేదు,దృష్టికి వచ్చినా మీరు చర్యలు తీసుకోవట్లేదా ..? మాస్టర్ ప్లాన్ లో భాగమైన స్థలం అది అక్కడ నివాసం ఉన్న శ్రీకాళహస్తి ప్రజలు దేవస్థానం మాస్టర్ ప్లాన్ ద్వారా అభివృద్ధి చెందితే అందరికీ కూడా ఉపయోగంగా ఉంటుందని చెప్పి స్వచ్ఛందంగా వారి స్థలాలను ఇచ్చి దేవస్థానం ద్వారా కాంపౌండ్ చేసింన స్థలాలవి. అటువంటి స్థలంలో ఇంజనీరింగ్ సిబ్బందికి తెలియకుండా ఎవరో ప్రైవేట్ వ్యక్తులు కాంక్రీట్ సిస్టంతో వర్క్ చేస్తున్నప్పటికీ నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉండడం చాలా బాధాకరం. దయచేసి ఈఓ గారు వెంటనే మీరు చర్యలు తీసుకొని అక్కడున్న పిల్లర్స్ ను తొలగించి దేవస్థానం ఆస్తుల్ని కాపాడవలసిందిగా పత్రికా ద్వారా మిమ్మల్ని విన్నవించుకుంటున్నాం మీరు వెంటనే కూడా పరిశీలించవలసిందిగా తెలియజేసుకుంటున్నాం ఆధ్యాత్మిక వాతావరణం ఉండాలి గాని అక్కడ వ్యాపార వాతావరణం ఉండకూడదు వ్యాపార ఉద్దేశంతోనే అక్కడ ఏర్పాటు అయినట్లుగా భావిస్తున్నాము వెంటనే సిబ్బందిని పంపించి ఎవరు ఆ పని చేసినది విచారించి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుకుంటూ తెలియజేసుకుంటున్నాం

## కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి జోనల్ కమీషనర్ గారితో కలిసి డివిజన్ పర్యటన



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కాప్రా** కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి ఎల్ బి నగర్ జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ గారితో కలిసి డివిజన్లోని సాయి బాబా నగర్ , గోపాల్ రెడ్డి నగర్ , ఎల్లారెడ్డి గూడా ,కందిగూడ , యాదవ బస్తీ ,మల్లికార్జున నగర్ ,రాజీవ్ ఎన్ క్లేవ్ మరియు శ్రీయుగ ఎన్ క్లేవ్ తదితర కాలనీలలో సి.సి.రోడ్లు మరియు పార్క్ ల అభివృద్ధి పనులు చేపట్టడానికి పరిశీలించారు.కార్పొరేటర్ మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ లో మొదటి డివిజన్ కాప్రా డివిజన్ లోని కాలనీలు బస్తీలలో అభివృద్ధి పనులకు జోనల్ కమీషనర్ గారిని ప్రత్యేక శ్రద్ధ వహించి పనులను మంజూరు చేయవలసినదిగా కోరామని తెలిపారు.ఈ సందర్భంగా ఎల్ బి నగర్ జోనల్ కమీషనర్ మాట్లాడుతూ కాప్రా డివిజన్ అభివృద్ధికి సహకరిస్తామని అలాగే డివిజన్ లో సి.సి.రోడ్లు పనులతో పాటు కమ్యూనిటీ హాల్ లు మరియు పార్క్ ల సుందరీకరణ పనులకు కూడా ప్రత్యేక బడ్జెట్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమీషనర్ జగన్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, డిప్యూటీ ఇంజనీర్ బాలకిషన్ , అసిస్టెంట్ ఇంజనీర్ సూరజ్ , ఎస్ డబ్ల్యు ఎం డిప్యూటీ ఇంజనీర్ ప్రశాంత్ మరియు శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ గార్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థులకు నాసా ప్రాజెక్ట్ లో చోటు

**నాసా ప్రాజెక్ట్ కు 52మంది విద్యార్థుల ఎంపిక**




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ మల్కాజిగిరి మౌలాలి** శ్రీ చైతన్య పాఠశాల బిఎస్ రావు భవన్, కృష్ణా నగర్, మౌలాలి బ్రాంచ్ యందు 52 మంది విద్యార్థులు నాసా ప్రాజెక్టులు చేయడానికి అవకాశాన్ని పొందారనీ ప్రిన్సిపల్ మల్లికా తెలిపారు. విద్యార్థులు ఆరు గ్రూపులుగా విభజించబడ్డారనీ, వీరందరికీ నాసా దుస్తులు, పుస్తకాలు, పెన్స్ కిట్టును డాక్టర్ సహాయం బిఏఆర్ సి విశ్రాంత సైంటిస్టు ఆధ్వర్యంలో ఎంతో అట్టహాసకంగా జరిగిందనీ పేర్కొన్నారు. సైంటిస్ట్ బిఏఆర్ సిలో తన అనుభవాలను సైంటిస్టుగా తను చేసిన సేవలను విద్యార్థులకు వివరించారనీ తెలిపారు. నాసా ఇస్రో విశిష్టతలను తెలియజేస్తూ విద్యార్థుల లోని సృజనాత్మకతను వెలికి తీసే విధంగా ప్రాజెక్టులు ఉండాలని ప్రిన్సిపాల్ మల్లిక సూచించారు. ఈ సందర్భంగా జోన్ ఏజీఎం కృష్ణ మాట్లాడుతూ ప్రోగ్రాంలో పాల్గొనే విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ ఆశీర్వదించారు. ఆర్ఐ శ్రీరామ్ రెడ్డి, హరి, కోఆర్డినేటర్ జైపాల్, పాఠశాల ప్రిన్సిపాల్, డీన్స్, ఇన్చార్జిలు, ఉపాధ్యాయులు ప్రాజెక్టులలో పాల్గొనే విద్యార్థులను అభినందనలు తెలిపారు.

## రాష్ట్రపతి పర్యటన నేపథ్యం - నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్,నవంబర్21:**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండురోజుల పాటు రాష్ట్రంలో పర్యటించనున్నారు. హైదరాబాద్‌లో జరిగే పలు కార్యక్రమాలకు ఆమె హాజరవనున్నారు. ఈ క్రమంలో నగర పరిధిలో రెండురోజులు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని హైదరాబాద్ పోలీసులు తెలిపారు. పంజాగుట్ట జంక్షన్, గ్రీన్‌ల్యాండ్ జంక్షన్, బేగంపేట్ ఫ్లై ఓవర్, శ్యాంలాల్ బిల్డింగ్, పీపీఎన్‌టీఫ్లై ఓవర్, హెచ్‌పీఎస్ అవుట్‌గేట్, ఎయిర్‌పోర్టు వై జంక్షన్, మోనప్ప జంక్షన్, యశోద హాస్పిటల్, కత్రియ హోటల్, మెట్రో రెసిడెన్సీ, పీవీ విగ్రహం, రాజ్ భవన్ రోడ్, ఖైరతాబాద్గ ÷÷–లఓల్గ÷వర్, నె÷–లకెస్ రోడ్డు, తెలుగు తల్లి జంక్షన్‌తో పాట్గు ÷÷–లఓల్గ÷వర్‌పై ఆంక్షలు ఉంటాయని పేర్కొన్నారు. అలాగే, ఎన్టీఆర్ మార్గ్, కట్టమైసమ్మ, ఇక్బాల్ మినార్, ట్యాంక్ బండ్ అంబేడ్కర్ విగ్రహం జంక్షన్, అశోక్‌నగర్ జంక్షన్, ఎన్టీఆర్ స్టేడియం ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు మాదాపూర్, రాయదుర్గం, కొత్తగూడ, గచ్చిబౌలి, కొండాపూర్ ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని చెప్పారు. ఈ క్రమంలో వాహనదారులు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని సూచించారు.

## రంగుమారుతున్న తుంగభద్ర నీరు - కాలుష్యంపై ప్రజలు,రైతుల ఆందోళన

**బెంగళూరు,నవంబర్21:** ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల జీవనాడి అయిన తుంగభద్ర జలాశయంలో నీరు రోజురోజుకు రంగుమారుతోంది. కలుషిత నీటి వల్ల ఎక్కడ అనారోగ్యానికి గురవుతామోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్‌లో అల్పపీడనం వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు ఈ కలుషిత నీటి వల్ల రబీ పంటలో కూడా దెబ్బతింటాయేమోనని ఆందోళన చెందుతున్నారు. కొప్పాళ, విజయనగర, బళ్లారి, రాయచూరు జిల్లాలకు కూడా ఈ జలాశయం నుంచి తాగునీరు అందుతుంది. రైతు సంఘ నాయకులు సింధిగేరి గోవిందప్ప మాట్లాడుతూ జలాశయానికి పైభాగంలో ఉండే హరప్పనహళ్లి, హగరి బొమ్మనళ్లి, తదితర ప్రాంతాల్లోని కర్మాగారాలు వ్యర్థ పదార్థాలను జలాశయంలోకి వదులుతుండటం వల్ల నీరు కలుషితమై పచ్చరంగులోకి మారుతున్నాయన్నారు. దీని వల్ల ఇటు రైతులు నష్టపోయే పరిస్థితి ఉందన్నారు.

# మరో వివాదంలో ఆదానీ గ్రూపు

**లంచం ఇవ్వచూపారని అమెరికాలో కేసు**
**ఆరోపణలను తోసిపుచ్చిన ఆదానీ గ్రూపు**
**భారీగా పడిపోయిన ఆదానీ గ్రూప్ షేర్లు**

**న్యూయార్క్,నవంబర్21:** ఆదానీ గ్రూపు మరో వివాదంలో ఇరుక్కుంది. అదికూడా లంచం కేసు కావడం విశేషం. భారత బిలియనీర్, అదానీ గ్రూప్ సంస్థ ఛైర్మన్ గౌతమ్ అదానీపై లంచం కేసు నమోద య్యింది. ఈ మేరకు అమెరికాలో అభియోగాలు నమోదయ్యాయి. ఈ కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడమే గాక.. దాని గురించి ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి వారి నుంచి నిధుల సేకరణకు పాల్పడినట్లు న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. దీంతో గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్ అదానీ సహా మరో ఏడుగురిపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.అదానీ, దాని అనుబంధ సంస్థలు 20 ఏళ్లలో 2 బిలియన్ డాలర్ల లాభం పొందగల సౌరశక్తి సరఫరా ఒప్పందాలను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు సుమారు 265 మిలియన్ డాలర్లు లంచాలు ఆఫర్ చేసినట్లు ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అనంతరం అమెరికా, అంతర్జాతీయ మదుపర్లకు తప్పుడు సమాచారం తెలియజేసి నిధులు సమీకరించేందుకు కంపెనీ ప్రయత్నించినట్లు పేర్కొంది. అదానీ గ్రీన్ ఎనర్జీలో అక్రమ మార్గాల ద్వారా.. ఆ కంపెనీ రుణ దాతలు, పెట్టుబడిదారుల నుంచి 3 బిలియన్ డాలర్లకు పైగా రుణాలు, బాండ్లను సేకరించిందని ఆరోపిస్తూ న్యూయార్క్ ప్రాసిక్యూటర్లు అభియోగాలు మోపారు. ఇదే సమయంలో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ మరో సివిల్ కేసు నమోదు చేసింది. యూఎస్ సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించి అదానీ గ్రీన్ ఎనర్జీ అమెరికా ఇన్వెస్టర్ల నుంచి 175 మిలియన్ డాలర్లకు పైగా సమీకరించిందని అందులో ఆరోపించింది. దీనిపై దర్యాప్తు జరిపి జరిమానాతో పాటు కంపెనీపై ఆంక్షలు విధించాలని రెగ్యులేటర్ కోరింది. అయితే తమపై వచ్చిన ఆరోపణలపై అదానీ గ్రూప్ స్పందించింది. సోలార్ పవర్ కాంట్రాక్టులు దక్కించుకోవడానికి లంచం ఇవ్వజూపారంటూ వచ్చిన అభియోగాలను తోసిపుచ్చింది. అదానీ గ్రూపుపై అమెరికా ప్రాసిక్యూటర్లు చేస్తున్న ఆరోపణలు నిరాధారమని కొట్టి పారేసింది. చట్టాలకు లోబడి తమ గ్రూపు నడుచుకుంటోందని వివరణ ఇచ్చింది. న్యాయపరంగా ముందుకెళ్లే అంశాన్ని పరిశీలిస్తున్నా మని పేర్కొంది. సోలార్ పవర్ ప్రాజెక్టులు దక్కించుకోవడంలో భాగంగా అదానీ గ్రూపు రూ.2,100 కోట్లు భారత అధికారులకు లంచం ఇవ్వజూపిందన్న ఆరోపణలతో పాటు, దాని గురించి ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చారంటూ అమెరికాలో అభియోగాలు నమోదయ్యాయి. గౌతమ్ అదానీ సహా మరో ఏడుగురిపై కేసులు నమోదైనట్లు అక్కడి అధికారులు పేర్కొన్నారు. ఈనేపథ్యంలో అదానీ గ్రూపు స్టాక్స్ భారీగా పడ్డాయి. ఈ వ్యవహారం రాజకీయంగానూ దుమారం రేపింది. దీంతో కాంగ్రెస్, భాజపాల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. అదానీ గ్రూపుపై పెద్దఎత్తున ఆరోపణలు రావడంపై ఆ గ్రూపు స్పందించింది. అవి కేవలం నేరారోపణలు మాత్రమేనని అదానీ గ్రూపు ప్రతినిధి పేర్కొన్నారు. దోషులుగా రుజువయ్యే వరకు నిందితులను నిర్దోషులుగానే భావించాల్సి ఉంటుందన్నారు. పాలనా వ్యవహారాల్లో, పారదర్శకత విషయంలో అదానీ గ్రూపు ఎప్పుడూ అత్యున్నత ప్రమాణాలు పాటిస్తుందన్నారు. తాము కార్యకలాపాలు నిర్వహించే ప్రతిచోటా వీటిని పాటిస్తూ వస్తున్నామన్నారు. చట్టాలను గౌరవిస్తూ, వాటికి లోబడి నడుచుకుంటున్నందున వాటాదారులు, భాగస్వాములు, ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదానీ గ్రూపు ఓ ప్రకటనలో పేర్కొంది.

## అంతర్జాతీయ ప్రభావం.. ఆదానీపై కేసు వ్యవహారం

**భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు**

**ముంబయి,నవంబర్21:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నేలచూపులు చూశాయి. భారీ నష్టాల్లో ముగిశాయి. వరుస నష్టాలకు బ్రేక్ వేస్తూ గత ట్రేడింగ్ సెషన్‌లో లాభాలు చవిచూసిన సూచీలు.. మరోసారి తన నష్టాల పరంపరను కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, అదానీ గ్రూప్ ఛైర్మన్‌పై అమెరికాలో అభియోగాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలతో సూచీలు ఒత్తిడికి లోనయ్యాయి. దీంతో బీఎస్ఈ దాదాపు రూ.6 లక్షల కోట్లు క్షీణించి నష్టాలను మూటగట్టుకుంది. సెన్సెక్స్ ఉదయం 77,711.11 పాయింట్ల (క్రితం ముగింపు 77,578.38) వద్ద లాభాల్లో ప్రారంభమయ్యాయి. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 76,802.73 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 422 పాయింట్ల నష్టంతో 77,155.79 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 168.60 పాయింట్ల నష్టంతో 23,349.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరో 7 పైసలు క్షీణించి జీవనకాల కనిష్ఠమైన 84.49కు చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐటీసీ, ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, టీసీఎస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73 డాలర్లకు చేరగా.. బంగారం ఔన్సు 2671 వద్ద ట్రేడవుతోంది. సోలార్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం అదానీ గ్రూపు భారత్‌లో లంచాలు ఇవ్వజూపిందన్న ఆరోపణలపై గౌతమ్ అదానీ సహా పలువురిపై అమెరికాలో కేసు నమోదైంది. దీని ప్రభావంతో అదానీ గ్రూపు స్టాక్స్ అన్నీ నష్టపోయాయి. దీని ప్రభావం సూచీలపై పడింది. రష్యా–ఉక్రెయిన్ మధ్య యుద్ధం తీవ్ర రూపం దాలుస్తుండడం కూడా మదుపర్ల భయాలకు కారణమైంది. దీర్ఘ శ్రేణి క్షిపణులను రష్యా భూభాగంపైకి ప్రయోగించేందుకు ఉక్రెయిన్‌కు అమెరికా అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో పుతిన్ తమ అణువిధానాలను సవరించడం యుద్ధ భయాలను పెంచింది. మరోవైపు దేశీయ మార్కెట్‌లో విదేశీ మదుపర్ల అమ్మకాలు, బలహీన త్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్ వరుస నష్టాలకు కారణంగా నిలుస్తున్నాయి.